www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 9 జనవరి 2024
5



ఒలింపియాడ్‌లో శ్రీ చైతన్య విజయభేరి

ప్రజాశక్తి-మండపేట

దేశవ్యాప్తంగా నిర్వహించిన ఐఎన్‌టిసిఓ ఒలింపియాడ్ పోటీ పరీక్ష తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనుబరచి 294 మంది రెండవ దశ పరీక్షకు అర్హత సాధించారని స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో సోమవారం ఆయన మాట్లాడారు. మాథ్స్ ఒలింపియాడ్‌లో 79 మంది, సైన్స్ ఒలింపియాడ్‌లో 39 మంది, ఇంగ్లీష్ ఒలింపియాడ్‌లో 68 మంది, అర్థమెటిక్ ఒలింపియాడ్‌లో 37 మంది, జికె ఒలింపియాడ్‌లో 71 మంది మొత్తం 294 మంది రికార్డ్ స్థాయిలో రెండో దశ పరీక్షకు ఎంపికయ్యారన్నారు. తమ స్కూల్ ప్రత్యేక అకడమిక్ ప్రోగ్రామ్, పూర్తి స్థాయిలో ఐఐటి శిక్షణతోనే తమ విద్యార్థులు ఇంతటి ప్రతిభను సాధించగలిగారని రీజనల్ ఇంఛార్జి నరేష్ తెలిపారు. విద్యార్థులు జనవరి 28న రెండో దశ పరీక్షలో హాజరు అవుతారన్నారు.

అంగన్‌వాడీలకు మద్దతుగా ఉద్యమం

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-అమలాపురం

అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా ప్రత్యక్ష ఉద్యమం చేపడతామని పలు పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీ సమ్మె శిబిరంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బండి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడారు. 28 రోజుల నుంచి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్, మినీ వర్కర్స్ తమ న్యాయమైన కోర్కెల సాధనకు రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేస్తుంటే ఉద్యమాన్ని అణచివేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని తీసుకురావడాన్ని తప్పు పట్టారు. తక్షణమే ఎస్మాను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలపై శాసన మండలిలో, బయట పిడిఎఫ్ తరపున సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలియజేశారు. సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మానస, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అయితాబత్తుల సుభాషిణి మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యమానికి తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు. వారికి మద్దతుగా కలెక్టరేట్ వద్ద ధర్నాలో పాల్గొంటున్నామని ప్రకటించారు. సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటంలో పాల్గొంటామని స్పష్టం చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్, నాయకులు నూకల బలరామ్, భాస్కరరావు, ఎఐటియూసి జిల్లా కార్యదర్శి సత్తిరాజు, ఐద్వా జిల్లా కార్యదర్శి నాగ వరలక్ష్మి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నిమ్మకాయల శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు విప్పర్తి మోహన్‌రావు, టిఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి కుసుమ సూర్య మోహన్‌రావు, ఎస్‌టియు జిల్లా నాయకులు దొరబాబు మాట్లాడారు. అంగన్‌వాడీల ఉద్యమం విజయం సాధించే వరకూ తమ సంఘాల మద్దతు ఉంటుందని చెప్పారు. అంగన్‌వాడీలు అమూల్య, సుజాత, బేబీ గంగారత్నం పాల్గొన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు

అవగాహనతో రీ సర్వే నిర్వహించాలి

ప్రజాశక్తి-అమలాపురం

వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష రీ సర్వేకు సంబంధించి అన్ని ప్రక్రియలూ అవగాహనతో నిర్వహించి దోష రహితంగా రెవెన్యూ రికార్డులు స్వచ్ఛీకరించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, రెవెన్యూ, సర్వే సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఆమె కలెక్టరేట్ నుంచి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రీ సర్వే, ఆడదాం ఆంధ్ర, అంగన్వాడీ సెంటర్ల నిర్వహణ, అసైన్డ్ భూములు, లంక భూముల ఇకెవైసి, ఉచిత హక్కులు సంక్రమణ, జన్ భాగీదారి, సంక్రాంతికి కోడిపందేల నివారణ వంటి అంశాలపై అధికారులతో సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే పనులను సకాలంలో పూర్తి చేయాలని వెక్టరైజేషన్, రోవర్స్ సహకారంతో పాయింట్స్ గుర్తింపు, డ్రాఫ్ట్ ఆర్ఒఆర్, ఫైనల్ ఆర్ఒఆర్, మ్యుటేషన్ల ప్రక్రియలు పూర్తిచేస్తూ రెవెన్యూ రికార్డులు ఆన్‌లైన్ వెబ్ ల్యాండ్‌లో, రికార్డుల పరంగా స్వచ్ఛకరించాలని ఆదేశించారు. ఈ నెల 10వ తేదీ నుంచి మండల స్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ప్రారంభించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు, అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జెసి నుపూర్ అజయ్

కోడి పందేలు, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం

సంక్రాంతి సందర్భంగా కోడిపందేలు, పేకాట, గుండాట వంటి జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి ఎస్.శ్రీధర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్రజలందరూ సంక్రాంతి పండుగను అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. రైతులు, మరే ఇతర భూ యజమానులు వారి స్థలాల్లో కోడిపందేలు, గుండాట, పేకాట, రికార్డింగ్ డాన్స్, అశ్లీల నృత్యాలు వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించడానికి అనుమతించబోమని, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినా లేదా అనుమతించినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామనానరు. కోడిపందాలు, గుండాట, పేకాట, కోడి కత్తులు కట్టేవారు, పందెపు కోళ్ల పెంపకందారుల సమాచారాన్ని సంబంధిత పోలీసు స్టేషన్లలో, 100, 112 నంబర్లకు ఇవ్వాలని కోరారు. పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులతో తనిఖీ బృందాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు.



స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న జెసి

స్పందనలో సమస్యలకు పరిష్కారం


ప్రజాశక్తి-అమలాపురం

జగనన్నకు చెబుదాం, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబులతో కలిసి వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ అర్జీలను సత్వరం పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న నవరత్నాలు, వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్ల పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, సామాజిక భద్రత పింఛన్లు రీసర్వే, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం 293 అర్జీలు వచ్చాయి. ఒకసారి ఒక అంశంపై వచ్చిన ఫిర్యాదు రీ ఓపెన్ కాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ అధికారులకు సూచించారు. సిపిఒ వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, డిఎంహెచ్ఒ ఎం.దుర్గారావు దొర, సోషల్ వెల్ఫేర్ అధికారి పి.జ్యోతిలక్ష్మి దేవి పాల్గొన్నారు.

'మానవత' సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-అమలాపురం

50 ఏళ్లుగా మానవత స్వచ్ఛంద సేవాసమితి చేస్తున్న సేవలు వెలకట్టలేనివని హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఎన్.బాలయోగి అన్నారు. అమలాపురంలో హైస్కూల్ ఆవరణలో సోమవారం నిర్వహించిన మానవత సేవాసమితి 49వ వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు. మానవత సంస్థ ప్రకృతి వైపరీత్యాల సమయాల్లో వేలాది సేవా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అనాథలు, అభాగ్యులు, నిరుపేదలను ఆపదల్లో ఆదుకుని మహోన్నత సేవలందించడం సర్వదా ప్రశంసనీయమన్నారు. సంస్థ ద్వారా వివిధ రంగాలలో విశిష్ట సేవనందిస్తున్న మానవతా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ముషిణి రామకృష్ణారావు, సంస్థ సభ్యులను బాలయోగి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం మాజీ ఎంపీ ఎజెవిబి.మహేశ్వరరావు, మాజీ మంత్రి పివి.రాఘవులు, అమలాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్ర మణి, మాట్లాడారు. విభిన్న రంగాల్లో సేవలందిస్తున్న 49 మందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సివి.సర్వేశ్వర శర్మ, రాయుడు శ్రీరామ చంద్రమూర్తి, ఎంవిఎల్‌ఎన్.మూర్తి, ఎం.శివప్రసాద్, ములపర్తి సత్యనారాయణ, కుడిపూడి శాంతిభూషణ్, వాసంశెట్టి జగదీశ్, నాగారపు శ్రీనివాసరావు, బివివి.సత్యనారాయణ, కడలి రాంపండు పాల్గొన్నారు.



ప్రముఖులను సన్మానిస్తున్న మానవత సేవా సంస్థ సభ్యులు

14 రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె

మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం 14వ రోజుకు చేరుకుంది.

ప్రజాశక్తి-యంత్రాంగం

అమలాపురం సిఐటియు ఆధ్వర్యాన కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. నూకల బలరామ్ మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు. రాబోయే కాలంలో చెత్త మొత్తాన్ని ఎంఎల్‌ఎలు, మంత్రుల ఇళ్ల వద్ద డంపింగ్ చేస్తామన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శులు దుర్గాప్రసాద్, కృష్ణవేణి మాట్లాడుతూ ఇప్పటికే నగరాలన్నీ చెత్తతో నిండిపోయి ఉన్నాయని, దోమలు బాగా పెరిగిపోయాయని ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించి సమ్మెను విరమింప చేసే చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కారెం వెంకటేశ్వరరావు, ఐద్వా జిల్లా నాయకురాలు వరలక్ష్మి, మాట్లాడారు. కొండ, శ్రీనివాసు, నరేంద్ర, అజయ్ కుమార్, సుబ్బారావు, లక్ష్మి, ప్రసన్న మాట్లాడారు. మండపేట, ముమ్మిడివరం, రామచంద్రపురం మున్సిపల్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మె శిబిరం వద్ద పోస్టల్ సంఘం నాయకులు రామకష్ణ, వెంకటేశ్వరరావు, రమేష్, యునైటెడ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వి.గణపతి రావు, టిఎన్‌టియుసి నాయకులు మోహన్ రావు, శివరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు మెట్ల రమణబాబు, జిల్లా కార్యదర్శి సోంబాబు కార్మికులకు మద్దతు తెలిపారు. సిఐటియు, ఎఐటియుసి నాయకులు కె.సత్తిబాబు, టి.గోపి, పి.కోటి, ఎన్.మూర్తి, ఎ.ప్రసాదు, ఎం.రాంబాబు, ఎ.బాబీ, గూడుపు వరలక్ష్మి, అనంతలక్ష్మి, లీలావతి, సుశీల, బుజ్జి, కొప్పుల బాబీ, నిమ్మకాయల శ్రీను, వెంకట్రావు, పి.రాజేష్, బి.చిన్ని, మీసాలు, బంకయ్యమ్మ, జంగా రామయమ్మ, రాయుడు సుబ్బలక్ష్మి, పి.సాయమ్మ పాల్గొన్నారు.

ముమ్మిడివరం నగర పంచాయతీ నుంచి అమలాపురం కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాకు పెద్ద ఎత్తున కార్మికులు తరలి వెళ్లారు. ఎస్.అరుణ్ కుమార్, నక్కా అరుణ్, ఎం.శ్రీనివాసరావు, కాశి జార్జి, జి.రమేష్, ఎస్.శరత్, ఎ.సత్తిబాబు, వెంకట రమణ, వెంకటేశ్వరరావు, రామరాజు, ఈశ్వర్, గోవింద్, బొజ్జమ్మ, రమణమ్మ, మహాలక్ష్మి, మాణిక్యం, మంగ పాల్గొన్నారు.



అమలాపురం కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు



అమలాపురం సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న టిడిపి నేతలు

ఏడిదలో బాబు ష్యూరిటీ..

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ఏడిద గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో సోమవారం ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఇంటింటికీ పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం రావాలన్నారు. అభివృద్ధి బాంధవుడైన చంద్రబాబును ముఖ్యమంత్రిని చెయ్యాలన్నారు. వైసిపి ప్రభుత్వం ఐదేళ్లయినా రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఇది అని చెప్పుకునేందుకు లేదన్నారు. బటన్ నొక్కే కార్యక్రమం పేరుతో హడావిడి చేస్తూ ధరలు, పన్నుల బాదుడు ఛార్జీల పేరుతో పేద ప్రజల గొంతు నొక్కుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



జయంతి సందర్భంగా దుస్తుల పంపిణీ చేస్తున్న నాయకులు

ఘనంగా గణపతి బాబులు జయంతి

ప్రజాశక్తి -అంబాజీపేట

అంబాజీపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గణపతి నాగ సత్యనారాయణ చిత్రపటానికి సోమవారం టిడిపి శ్రేణులు పూలమాలలు వేసి జయంతి నిర్వహించారు. టిడిపి చిన్నం బాల విజయరావు, గణపతి వీర రాఘవులు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు సమకూర్చిన దుస్తులను పేదలు, వృద్ధులకు పంపణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొంతు పెదబాబు, తుక్కియ్య, రవణం రాము, గల్లా అశోక్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ఎస్మా ప్రతుల దహనం

అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగించడానికి నిరసనగా సోమవారం జిఒ ప్రతులను పలుచోట్ల దహనం చేశారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

రామచంద్రపురం జిఒ ప్రతులను దహనం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. రామచంద్రపురం, కె.గంగవరం మండలాలకు చెందిన 400 మంది అంగన్‌వాడీ వర్కర్లు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నాలో పాల్గొన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరామ్, అంగన్‌వాడీ జిల్లా కార్యదర్శి ఎం.దుర్గమ్మ, ప్రాజెక్టు అధ్యక్షురాలు వి.వీరలక్ష్మి మాట్లాడారు. అనంతరం మెయిన్ రోడ్డు వరకూ ర్యాలీ నిర్వహించారు. వాసంశెట్టి సూర్యకుమారి, విజయలక్ష్మి, శ్రీదేవి, జహరా, దుర్గ, వెంకటరత్నం, గొంతి దేవి, వీరవేణి పాల్గొన్నారు.

ముమ్మిడివరం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద జయలక్ష్మి, దుర్గా మల్లేశ్వరి ఆధ్వర్యాన శిబిరంలో సిఎం జగన్ ఫోటోకు దండ వేసి, ఎస్మా ప్రతులను దహనం చేశారు. ధనలక్ష్మి, జి.శ్రీదేవి, వి.తలుపులమ్మ, ఎన్.విజయ కుమారి, కె.సత్యవతి, సుబ్బలక్ష్మి, హైమావతి, జి.మంగాయమ్మ, విజయరత్న, కుమారి, అంజనీదేవి, కనకదుర్గ పాల్గొన్నారు.

మండపేట మున్సిపల్ కార్యాలయం వద్ద పోర్లు దండాలతో నిరసన తెలిపారు. ఆదిలక్ష్మి, బేబీ, రాణి, జానకి, సూర్యకుమారి, కుమారి, కృష్ణ కుమారి పాల్గొన్నారు.

కొత్తపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల శిబిరానికి టిడిపి నాయకులు వచ్చి మద్దతు తెలిపారు. టిడిపి మండల అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు, మిద్దే ఆదినారాయణ, పార్టీ కొత్తపేట అధ్యక్షుడు వాసంశెట్టి సత్యనారాయణ, కరెళ్ల ప్రసాద్, అన్యం మునీశ్వరరావు, సీతారామరాజు, సలాది రవి, అన్యం వెంకటేష్ పాల్గొన్నారు. అనంతరం అంగన్‌వాడీలు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు.

మామిడికుదురు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు.



మండపేటలో పోర్లు దండాలు పెడుతూ నిరసన




రామచంద్రపురంలో మానవహారం



మామిడికుదురులో..

కార్టూ'నిజం'



ఘనంగా సంక్రాంతి సంబరాలు

జిల్లావ్యాప్తంగా పాఠశాలల్లో సోమవారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. భోగి మంటలు వేశారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

రామచంద్రపురం వెంకటాయపాలెం జెడ్‌పి హైస్కూల్లో సర్పంచ్ యల్లమిల్లి సతీష్ కుమారి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కణితి వెంకటేశ్వరి, హెచ్ఎం, రామకృష్ణ, ఉపాధ్యాయులు తిలక్, విద్యా కమిటీ చైర్మన్ లావణ్య భారతి పాల్గొన్నారు. **మండపేట** ఆలమూరు రోడ్డులోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థుల తల్లులకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. విద్యాసంస్థల డైరెక్టర్ ఇనపకోళ్ల గణేష్ చౌదరి, కళాశాల ప్రిన్సిపల్ బాబి, స్కూల్ ఇన్‌ఛార్జి నూని శివ ప్రసాద్ బహుమతులు అందజేశారు. పాలతోడు అంబేద్కర్ కాలనీలోని మండల పరిషత్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం డి.త్రిమూర్తులు పాల్గొన్నారు. పట్టణంలోని 28వ వార్డులో ఎస్ఎస్‌వివి పాఠశాలలో హెచ్ఎం గంటా లత, కొవ్వూరి గోపాలకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి, కౌన్సిలర్ మొండి భవాని, మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్ పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** సాకుర్రు దళితరత్న బాలకృష్ణ నగర్ పాఠశాలలో స్కూల్ కమిటీ చైర్మెన్ విప్పర్తి శ్రీనివాస్, హెచ్ఎం జిఎంవి.సత్యనారాయణ, సర్పంచ్ గుత్తుల చిరంజీవి, వైస్ ఎంపిపి పొలమూరి బాలకృష్ణ, ఎంఇఒ జి.సూర్యప్రకాశ్, పొలమూరి ధర్మపాల్, మాజీ సర్పంచ్ చొల్లంగి సాయిబాబు, పొలమూరి నీనా పద్మజ ధర్మపాల్ పాల్గొని మాట్లాడారు. సత్యనారాయణ, పి.పూర్ణ మంజుల, స్కూల్ వైస్ చైర్మెన్ నాగాబత్తుల శ్యామల చిన్నారి, ముత్తాబత్తుల రమణ, ఇందుపల్లి హెచ్ఎం అజ్జరపు నాగేశ్వరరావు, నాగాబత్తుల చిన్నారి పాల్గొన్నారు. **మామిడికుదురు** గోగన్నమఠం, మామిడికుదురు, నగరం, మొగలికుదురు, అప్పనపల్లి, పెదపట్నంలంక పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు లక్ష్మీనారాయణ, మోకా వెంకన్నబాబు, వైస్ ఎంపిపి భూపతిరాజు లక్ష్మి, సర్పంచ్ అల్లు విజయలక్ష్మి పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** గొల్లవిల్లి, భీమనపల్లి పాఠశాలల్లో భోగి మంటలు, రంగవల్లులు, గొబ్బిళ్లు వంటి వాటిని సంప్రదాయకంగా నిర్వహించారు. విద్యార్థులకు ఎంపిటిసి దేశంశెట్టి నాగరత్నం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో సొసైటీ అధ్యక్షుడు శిరంగు సత్తిరాజు, ఎంఇఒ ఎస్.సత్యకృష్ణ, హెచ్ఎంలు ఎల్.రాణి, ఎన్.సత్యనారాయణ, పీడీలు కామన మధుసూదనరావు, గొలకోటి ఫణీంద్ర కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **అంబాజీపేట** అంబాజీపేట, గంగలకుర్రు అగ్రహారంలో హెచ్ఎంలు కె.సాయిరాం, కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. **పి.గన్నవరం** లంకల గన్నవరం హైస్కూల్లో హెచ్ఎం జి.రామకృష్ణ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. **ముమ్మిడిరం** బిసి బాలుర హాస్టల్లో సంబరాలు నిర్వహించారు. హాస్టల్ మెట్రిన్ పి.పద్మ, సిబ్బంది రవి వర్మ, పార్వతి పాల్గొన్నారు. **ఆలమూరు** ప్రభుత్వ పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు, హెచ్ఎం వైవివి.రమణ, ఉపాధ్యాయిని కె.సుజాత మాట్లాడారు.



రామచంద్రపురం వెంకటాయపాలెం సంక్రాంతి సంబరాలు



అంబాజీపేట జి.అగ్రహారంలో ముగ్గుల పోటీలు



లంకల గన్నవరం హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు

నేరాలు ఘోరాలు

రెండు బైకులు ఢీకొని ఇద్దరు మృతి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

రెండు బైకులు ఢీకొని సోమవారం ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. మండలంలోని వడ్లమూరుకు చెందిన పెందుర్తి సతీష్ (19), కె.గంగవరం మండలం ఎండగండికి చెందిన కడలి త్రిమూర్తులు (32) సోమవారం రాత్రి బైకులపై ఎదురుగా ప్రయాణిస్తూ నల్లూరు- కాలేరు రహదారి మధ్య ఢీకొన్నారు. ఈ సంఘటనలో తలకు తీవ్ర గాయమైన త్రిమూర్తులు అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర గాయాల పాలైన సతీష్‌ను 108లో మండపేట ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. త్రిమూర్తులు వివాహితుడు. ఈ ఘటనపై విచారణ చేపట్టినట్టు అంగర ఎస్ఐ చంటి తెలిపారు.

పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వలపై దాడులు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని రాజపూడి గ్రామంలోని అక్రమ బియ్యం వ్యాపారస్తులపై విజిలెన్స్, సివిల్ సప్లయి అధికారులు సంయుక్తంగా సోమవారం దాడులు నిర్వహించారు. అప్పన వీరబాబు ఇంటిలో 25 బ్యాగ్‌లలో సుమారు 920 కెజిల పిడిఎస్ బియ్యంను గుర్తించారు. అలాగే అట్లూరి శ్రీనివాస్ నివాసంలో 23 బ్యాగ్‌లలో సుమారు 1080 కేజీల బియ్యంను గుర్తించారు. ఈ బియ్యం విలువ రూ.87,400 వరకూ ఉంటుందని, సుమారు 2 వేల కేజీల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్థానిక పోలీసులకు రిఫర్ చేశారు. ఈ సందర్భంగా రీజనల్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ ఇన్‌ఛార్జ్ అధికారి ఎ.సురేష్ బాబు మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వలు, అక్రమ రవాణాపై నిరంతరం నిఘా కొనసాగుతుందన్నారు. ఈ తనిఖీల్లో కార్యాలయ ఇన్‌స్పెక్టర్ టి.నాగ వెంకటరాజు, ఎస్ఐ జగన్నాథరెడ్డి, జియాలజిస్ట్ లక్ష్మినారాయణ, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

10 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎస్ఇబి స్టేషన్ పరిధిలో సారా స్థావరాలపై నిర్వహించిన దాడుల్లో మండలంలోని ఉలిమేశ్వరం గ్రామంలో 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని, ఒక మహిళను అరెస్టు చేసినట్లు ఎస్ఇబి ఎస్ఐ వై.నాగేంద్రకృష్ణ తెలిపారు. సారా కేసులకు సంబంధించి పెద్దాపురం మండల పరిధిలో 24 మందిపై, జగ్గంపేట మండల పరిధిలో 11 మందిపై, గండేపల్లి మండల పరిధిలో 8 మందిపై బైండోవర్ కేసులు పెట్టి ఆయా మండలాల తహశీల్దార్ కోర్టులలో హాజరు పర్చినట్లు తెలిపారు.

భారీగా యానాం మద్యం పట్టివేత

ప్రజాశక్తి-అయినవిల్లి

యానాం నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పోలీసులు సోమవారం పట్టుకున్నారు. సిఐ ప్రశాంత్ కుమార్, అయినవిల్లి ఎస్ఐ సురేష్ సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. యానాం నుంచి అయినవిల్లి మీదుగా గుంటూరు మద్యం తరలిస్తున్న కె.గంగవరానికి చెందిన వాసంశెట్టి శ్రీనివాస్ కారుతో పట్టుకున్నట్టు తెలిపారు. సుమారు రూ.లక్షా 40 వేల విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకుని నిందితునిపై కేసు నమోదు చేశారు.

హత్యాయత్నం కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి-ఆత్రేయపురం

విధి నిర్వహణలో బందోబస్తు వెళ్లిన పోలీసు సిబ్బందిపై హత్యాయత్నానికి పాల్పడిన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. లొల్ల గ్రామంలో పంచాయతీ స్థలాన్ని ఆక్రమించి షెడ్డు నిర్మించేందుకు పనులు చేస్తున్న విషయం తెలుసుకున్న పంచాయితీ కార్యదర్శి సాయిరాం రెడ్డి పనుల నిలుపుదలకు సంబంధిత వ్యక్తులకు నోటీసు ఇచ్చారు. కానీ పనులు నిలుపుదల చేయకపోవడంతో ఆదివారం పంచాయతీ కార్యదర్శి పోలీసులతో కలిసి పనులను ఆపు చేయాలని లేని పక్షంలో తొలగిస్తామని చెప్పారు. యథావిధిగా పనులు చేయడంతో సోమవారం మధ్యాహ్నం పంచాయితీ కార్యదర్శి మరియు సిబ్బంది, పోలీసు సిబ్బందితో వెళ్లారు. కల్లూరి మణికంఠ, పెన్నింటి సాయి కృష్ణ అధికారులపై దాడి చేశారు. కానిస్టేబుల్ కెవివి.సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇద్దరినీ అరెస్టు చేసినట్టు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

10న 'రా కదలి రా' సభ

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

ఈ నెల 10 న టిడిపి ఆధ్వర్యంలో తునిలో జరుగుతున్న 'రా కదలి రా' బహిరంగ సభను జయప్రదం చేయాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా బహిరంగ సభను విజయవంతం చేయడానికి నాలుగు మండలాల నాయకులకు పలు సూచనలు చేశారు. ఇటీవల జరిగిన యువగళం పాదయాత్ర ముగింపు సభకు ఏ విధంగా అయితే విజయవంతం చేశారో అదే విధంగా ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రా కదలి రా ప్రోగ్రామం పరిశీలకులు నిడదవోలు మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు, నియోజకవర్గ పరిశీలకులు శీలం వెంకటేశ్వరరావు, నాలుగు మండలాల పరిశీలకులు రెడ్డి మణేశ్వరరావు, పితాని శివరామకృష్ణ, చెల్లుబోయిన శ్రీనివాస్, ఆళ్ళ గోవిందు, మారిశెట్టి భద్రం, ఎస్‌విఎస్ అప్పలరాజు, పాంద్రంకి రాంబాబు, మంగరౌతు రామకృష్ణ, జీను మణిబాబు ల్గొన్నారు.

రవిశంకర్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవిశంకర్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఎపిటిఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ విజెఎస్ కాలేజీ ఆఫ్ ఫార్మసీలో రీసెంట్ డెవలప్మెంట్ ఛాలెంజెస్ అండ్ స్కోప్ ఇన్ ఫార్మాస్యూటికల్ రీసెర్చ్ జాతీయ సదస్సులో డాక్టర్ కె.రవిశంకర్‌కి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు మరియు జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆదిత్య అధినేత డాక్టర్ ఎన్. శేషారెడ్డి, వైస్ ఛైర్మన్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి, డైరెక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

జిల్లావ్యాప్తంగా పలు పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు సోమవారం స్టడీ మెటీరియల్ అందజేశారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

అంబాజీపేట స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్‌పిటిసి బూడిద వరలక్ష్మి అన్నారు. రెండు రోజులుగా ఆయా హైస్కూల్ హెచ్‌ఎంల అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇసుకపూడి, కె.పెదపూడి, ముక్కామల, గంగలకుర్రు, పుల్లేటికుర్రు, హైస్కూల్లో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, హెచ్‌ఎంలు ఎ.వరలక్ష్మి ప్రసాద్, సిహెచ్‌వి.గోపాలకృష్ణ, ఎం.శ్రీరామచంద్రమూర్తి, వై.ఝాన్సీ, నాగజ్యోతి, కెఎస్.కనకదుర్గ పాల్గొన్నారు. **మామిడికుదురు** జెడ్‌పిటిసి అంజిబాబు, ఎంపిపి కుసుమ వనజకుమారి స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఎంపిటిసి నయినాల సీతామహాలక్ష్మి, ఎంఇఒలు లక్ష్మీనారాయణ, మోకా వెంకన్నబాబు, పరిపాలనాధికారి కారుపల్లి వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు. **రామచంద్రపురం** ద్రాక్షారామ జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎంపిపి అంబటి భవాని స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోచ జెడ్‌పిటిసి మెర్నీడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ కొత్తపల్లి అరుణ, హెచ్‌ఎం రాజేశ్వరి, సైన్సు అధికారి జివిఎస్.సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు వాద్రేవు పద్మావతి, అద్దంకి గోవిందరాజు, శనివరపు పాపాయి, పసుపులేటి మెహర్ సుజాత, విఠల్, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు. **అయినవిల్లి** సిరిపల్లి జడ్పీ హైస్కూల్లో స్టడీ మెటీరియల్‌ను జెడ్‌పిటిసి గన్నవరపు శ్రీనివాసరావు, ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మి వెంకటరమణ, సర్పంచ్ కుడిపూడి శాంతవతి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి యడ్ల కిరణ్ బాబు, బొక్కా కామేశ్వరరావు, కాకిలేటి శ్రీను, కుడిపూడి నాగేశ్వరరావు, కడలి వెంకటరమణ, కమిటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **కాట్రేనికోన** పల్లంకుర్రు జెడ్‌పి హైస్కూల్లో జెడ్‌పిటిసి నేల కిషోర్ కుమార్ పంపిణీ చేశారు. సర్పంచ్ నాతి అలివేణి సత్యనారాయణ, వైసిపి మండల కన్వీనర్ నల్లా నరసింహమూర్తి మాట్లాడారు. కందికుప్ప జెడ్‌పి హైస్కూల్లో 9వ తరగతి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. అనంతరం విద్యా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యా కమిటీ ఛైర్మన్ నందిక నాగేశ్వరావు, ఎంపిటిసి సభ్యుడు గిడ్డి తిరుపతి వెంకటేశ్వరరావు, కాశి హనుమంతరావు, ఎంఇఒ కెటివివిఎస్.సుబ్రమణ్యం, హెచ్‌ఎం ఆర్.రమేష్ నాయుడు, సిహెచ్.రత్న ప్రసాద్, సాపే సూర్య ప్రకాష్, ఎన్ఎస్.సత్యనారాయణ, ఎ.ప్రసాద్ పాల్గొన్నారు.



అంబాజీపేటలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న జెడ్‌పిటిసి, హెచ్‌ఎం

బాడీ బిల్డింగ్ పోటీల ట్రోఫీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్‌లో ఆఫీసర్స్ క్లబ్ కార్యనిర్వాహక కార్యదర్శి రంకిరెడ్డి కాశీ విశ్వనాథం బాడీ బిల్డింగ్ ట్రోఫీని సోమవారం ఆవిష్కరించారు. 12వ తేదీన జరిగే బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీల ట్రోఫీని ఆవిష్కరించి ఈ పోటీలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని, అధిక సంఖ్యలో బాడీ బిల్డింగ్ క్రీడాకారుల ఎంట్రీలను నమోదు చేసుకున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కోనసీమ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఒంటెద్దు వెంకన్న నాయుడు మాట్లాడుతూ ఈ బాడీ బిల్డింగ్ పోటీల విజేతలకి ఇవ్వబోయే ఈ ట్రోపీలు చాలా విశిష్టతను కూడుకున్నవన్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఇచ్చే ఈ ట్రోపీలను మొదటిసారిగా జోనల్ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో అందిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో కోనసీమ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎనుముల కృష్ణ పద్మరాజు, బాడీ బిల్డింగ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు నగభేరి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు గారపాటి చంద్రశేఖర్, జి.గణేష్ బాబు, వి.నరేశ్, ఎంవి.సముద్రం, కంకిపాటి వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.



బాడీ బిల్డింగ్ పోటీల ట్రోఫీ ఆవిష్కరిస్తున్న సభ్యులు

అల్లర్ల కేసుల ఉపహంహరణపై ధర్నా

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురంలో అల్లర్ల కేసులను ప్రభుత్వం ఎత్తివేసే సందర్భంగా విడుదల చేసిన జిఒను వెంటనే వెనక్కి తీసుకోవాలని దళిత ఐక్యవేదిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అమలాపురం గడియార స్తంభం సెంటర్లో సోమవారం నిరసన తెలిపారు. నేరస్తులను ప్రభుత్వం కాపాడడం సిగ్గుచేటు అంటూ నినాదాలు చేశారు. అల్లర్ల ఘటనలో అందరూ నిర్దోషులైతే మరి అసలు ఘటనకు కారకులు ఎవరని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే జిఒను వెనక్కి తీసుకోకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. డిబి.లోక్, గెడ్డం సురేష్ బాబు, పెయ్యల పరశురాముడు, జంగా బాబూరావు, మెండు రమేష్ బాబు, గూటం సాయి, ఉబ్బన శ్రీను, నక్కా సంపత్, రేవు తిరుపతిరావు, గంటి చిరంజీవి, బొంతు రమణ ఉన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న దళితులు ప్రజాసంఘాలు

పేదల వైద్యానికి సిఎం జగన్ పెద్ద పీట

ఉప్పలగుప్తం : రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న సిఎం వైఎస్ జగన్ పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ పేదల వైద్యానికి పెద్దపీట వేశారని సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి అన్నారు. విలసవిల్లిలో సోమవారం ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులను సర్పంచ్ ఊర్మిళ దేవి అందజేశారు. గతంలో ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా వైద్యానికి పరిమితి రూ.5 లక్షలు మాత్రమే ఉంటే ప్రస్తుతం దానిని రూ.25 లక్షలకు పెంచిన ఘనత సిఎం జగన్‌కు దక్కుతుందన్నారు. పేదల కోసం ఇంతగా ఆలోచించే ఇటువంటి సిఎం జగన్‌ను మళ్లీ సిఎంగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, వాలంటీర్ ఆలీ, బొంతు సురేష్, చిట్టూరి వెంకటరావు, నాగరాజు, ఆశపు బుజ్జి పాల్గొన్నారు.

ఇసుక మాఫియాపై కలెక్టర్ ఫిర్యాదు

కొత్తపేట : కాల పరిమితి చెల్లిన సంస్థల పేరుతో నియోజకవర్గంలో జొన్నాడ ఇసుక రీచ్‌లో అధికార పార్టీ ఇసుక దందా చేస్తోందని అమలాపురంలో సోమవారం కలెక్టర్‌కు జనసేన పార్టీ తరపున ఫిర్యాదు చేసినట్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్ తెలిపారు. ఎన్‌జిటి నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్న ఇసుక అక్రమ తవ్వకాలపై హెవీ మిషన్లతో మైనింగ్ డిపార్ట్మెంట్ ఇచ్చిన పరిధి దాటి చేస్తున్న ఇసుక తవ్వకాలు గురించి జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నూపూర్‌కు ఆధారాలతో వివరించామన్నారు. దీనిపైన వెంటనే తగు చర్యలు తీసుకోవాలని జెసిని కోరినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సంగీత సుభాష్, బొక్కా ఆదినారాయణ, దొంగా సుబ్బారావు, మండల అధ్యక్షులు సూరపురెడ్డి సత్య చేకూరి కృష్ణంరాజు, తోట స్వామి, కంఠంశెట్టి చంటి పాల్గొన్నారు.

యానాం వార్తలు



యానాంలో ప్రజా ఉత్సవాలు

ముగిసిన యానాం ప్రజా ఉత్సవాలు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి పర్యాటక, రైతు సంక్షేమ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు స్థానిక బాలయోగి క్రీడా మైదానంలో నిర్వహించిన 20వ యానాం ప్రజా ఉత్సవాలు, 22వ ఫల పుష్ప ప్రదర్శన సోమవారం రాత్రితో ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమాలను ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్ మునిస్వామి, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావులు పర్యవేక్షించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు చేసిన ప్రత్యేక నృత్యాలు అందరినీ అలరించాయి. చివరి రోజైన సోమవారం ప్రముఖ సినీ గాయకులచే సినీ ఆర్కెస్ట్రా, రాము మార్వాడి గ్రూప్ చేసిన ప్రత్యేక కార్యక్రమం, మిమిక్రీ ప్రజలను అలరించాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రగాశం, వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శివ సుబ్రహ్మణియన్ వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఎస్పీ రఘునాయిగం నేతృత్వంలో సిఐ షణ్ముగం, ఎస్ఐలు శేరు నూకరాజు, కట్టా సుబ్బరాజు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.



సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు

రీజెన్సీ స్కూల్లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - యానాం

సంక్రాంతి పండుగ పురస్కరించుకుని స్థానిక మెట్టకూరు రీజెన్సీ పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. రంగుల పుట్టిల్లు, తెలుగు లోగిళ్ల, ముగ్గులతో వాకిట విరిసే హరివిల్లు అన్న చందంగా...విద్యార్థులు చక్కటి సాంప్రదాయ దుస్తులను ధరించి బొమ్మల కొలువులతో, రంగుల హరివిల్లులతో పాఠశాల ప్రాంగణాన్ని శోభాయమానంగా తీర్చి దిద్దారు. గాలిపటాల ఎగురవేత, గొబ్బెమ్మలు, కోలాటం, హరిదాసుల వేషధారణ సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్నారులు అలరించారు. భోగి, సంక్రాంతి పండుగల సంస్కృతిని తెలియచేస్తూ పాఠశాల ఆవరణలో భోగిమంటలను వేసి.. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాలు పొంగించి పొంగలిని తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం టివిఎస్ఎస్‌వి.ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థులకు పండగల విశిష్టత, సాంప్రదాయాలు గురించి అర్థమయ్యేలా వివరించడం కోసమే ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముగ్గుల పోటీలలో రీజెన్సీ విద్యార్థినులు కె. భవ్య సృజన మొదటి బహుమతిని, వై.సాయి శ్రావ్య, ఎమ్. సుమాంజలి, ఎ. సుస్మిత లు కన్సలేషన్ బహుమతులు సాధించినట్లు ఆయన తెలిపారు.

వైసిపితో రైతులకు సంక్షేమం శూన్యం

ప్రజాశక్తి-కొత్తపేట

వైసిపి పేరులో రైతు అని పెట్టుకున్నా ఈ ప్రభుత్వంలో రైతులకు ఒరిగిందేమీ లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ రైతుల ఇబ్బందులను తీర్చి ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించి అన్ని రకాలుగా ఆదుకుంటేనే రైతులు బాగుంటారన్నారు. ప్రకృతి వనరులను అడ్డంగా దోచుకుతినడంలో ఎంఎల్ఎ జగ్గిరెడ్డి ముందున్నారని ఆరోపించారు. కొత్తపేట నియోజకవర్గంలో అనుమతులు లేకపోయినా ఇసుక తవ్వకాలు, మట్టి తవ్వకాలతో రూ.కోట్ల సొమ్ము తింటూ భూములను గుల్ల చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దోచుకు తినడంలో ముందున్న వైసిపి నాయకులు కొత్తపేట నియోజకవర్గ ప్రజల కనీస అవసరాలను తీర్చలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. రానున్న కాలంలో వైసిపి కనుమరుగయ్యే పరిస్థితి ఉందన్నారు. సంక్షేమం లేదు గాని సిఎం జగన్ సంక్షోభం సృష్టించారని తెలిపారు. పబ్లిసిటీ పిచ్చి రంగుల పిచ్చి తప్పితే అభివృద్ధి చేసిందేమీ లేదని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధికి రంగులు వేసి తన అభివృద్ధిగా చెప్పుకునే పరిస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తుల పట్టాభిరామారావు, కాసా సాగర్, సాధనాల శ్రీను, చిట్టూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న సూర్య ప్రకాష్

వెలంపాలెంలో గడపగడపకూ వైసిపి

ప్రజాశక్తి-రామచంద్రపురం

వెలంపాలెంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వైసిపి రామచంద్రపురం నియోజవర్గ ఇన్‌ఛార్జి పిల్లి సూర్య ప్రకాష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని సూర్యప్రకాశ్ హామీ ఇచ్చారు. జెడ్‌పిటిసి మెర్నీడి వెంకటేశ్వరరావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

39 మందిపై బైండోవర్

ప్రజాశక్తి - కాజులూరు

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఇబి సిఐ జె.వెంకట భవాని హెచ్చరించారు. సోమవారం తహశీల్దార్ సత్యనారాయణ ఎదుట గతంలో అక్రమ మద్యం విక్రయిస్తూ పట్టుబడిన 39 మందిని హాజరు పరిచారు. ఈ సందర్భంగా సిఐ భవాని మాట్లాడుతూ సంక్రాంతి పురష్కరించుకుని గ్రామాల్లో నాటు సారా విక్రయాలుగాని, అక్రమ మద్యం విక్రయాలు జరిగినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

సామాజిక న్యాయానికి కులగణన దోహదం

ప్రజాశక్తి - కాకినాడ

సమాజంలో వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం చేసేందుకు కులగణన దోహదం చేస్తుందని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక యుటిఎఫ్ హోంలో రఘుపతి వెంకటరత్నం నాయుడు స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో కుల గణన- సామాజిక న్యాయం అనే అంశంపై కెఎంఎంఆర్ ప్రసాద్ అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈ సదస్సులో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1866 నుంచి 1931 వరకు బ్రిటిష్ పాలకులు దేశంలో జనాభా లెక్కలతోపాటు కుల గణన కూడా నిర్వహించారని తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లకు నాటి జనాభా శాతం ప్రాతిపదికనే కొనసాగిస్తున్నారని తెలిపారు. 2011 జనాభా లెక్కల సమయంలోనే కులగణన జరగాలని డిమాండ్ ముందుకు వచ్చిందన్నారు. ఇటీవల బీహార్‌లో వచ్చిన కులగణన వివరాలు సామాజిక న్యాయం ఎంత దయనీయంగా ఉందో వెల్లడించిందన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలకు, సామాజిక వివక్షతకు సంబంధం ఉందన్నారు. అందుచేత సమసమాజం దిశగా భారతదేశం ముందుకు సాగాలంటే కులగణన నిర్వహించడం ద్వారా వెనుకబడిన తరగతులను అభివృద్ధి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. సదస్సుకి ముందుగా రానా అయ్యూబ్ రచించిన గుజరాత్ ఫైల్స్ పరిశోధనాత్మక రచనను యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఐ.ప్రసాదరావు పరిచయం చేశారు. సదస్సుకి ఆర్.జయప్రకాష్ ఆహ్వానం పలుకగా, కె.నాగజ్యోతి వందన సమర్పణ చేశారు. ఆర్‌విఎన్ స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎన్.గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు నూతన పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం, మండపేట, ముమ్మిడిరం

కపిలేశ్వరపురం మండలంలోని వల్లూరు, వాకతిప్ప, కోరుమిల్లి, గ్రామాల్లో సోమవారం వైఎస్ఆర్ నూతన పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచులు దాసి మీనా కుమారి, కొరిపెల్ల వెంకట నాగ స్రవంతి, ఆచంట సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంలో జెడ్‌పిటిసి పుట్టపూడి వీర వెంకటసూర్యానారాయణ, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సిఎం వైఎస్.జగన్ సామాజిక పెన్షన్లను రూ.3 వేలకు పెంచి ప్రజలకు అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ సిరిపురపు శ్రీనివాస్, పిఎసిఎస్ ఛైర్మన్ గుత్తుల గోవిందు, ఎంపిడిఒ ఎం.రామకృష్ణారెడ్డి, మేడిశెట్టి దుర్గారావు పాల్గొన్నారు.

మండపేట మండలం అర్తమూరులో వైయస్సార్ నూతన పెన్షన్లను గ్రామ సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సిఎం వైఎస్.జగన్ సామాజిక పెన్షన్లను రూ.3 వేలకు పెంచి ప్రజలకు అందజేస్తున్నారన్నారు. ఈ సంక్షేమ కార్యక్రమాల అమలుతో రాష్ట్రం ముందుకు దూసుకుపోతోందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చిర్ల జయరామ్‌రెడ్డి, గొలుగూరి సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మండపేటలో పెన్షన్ అందిస్తున్న పట్టాభి, అన్నపూర్ణ

ముమ్మిడివరం సమాజంలో ఆర్థిక అసమానతల నిర్మూలనకు సామాజిక పింఛన్లు ఎంతో దోహదం చేస్తాయని ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం అవరణలో ఛైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన పింఛన్లను ఎంఎల్ఎ లబ్ధిదారులకు అందజేశారు. మండలానికి సంబంధించి 91 మందికి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోలా గంగాభవాని, జడ్‌పిటిసి కుడిపూడి శంకరరావు, దేవరపల్లి ఏడుకొండలు, గొలపల్లి గోపి, నగర పంచాయతీ కమిషనర్ జి.లోవరాజు పాల్గొన్నారు.

రైస్ మిల్లు కాలుష్యంపై స్పందనలో ఫిర్యాదు

ప్రజాశక్తి - ఆలమూరు

రైస్ మిల్లుల నుంచి వస్తున్న దుమ్ము, కాలుష్యంతో రోజువారీ జీవనంలో చాలా ఇబ్బందులు తలెత్తడంతోపాటు శ్వాసకోస, కంటి సంబంధిత తదితర ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పాపయ్య కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆలమూరు దేవి థియేటర్ వద్ద ఉన్న సత్యలక్ష్మి, మహాలక్ష్మి రైస్ మిల్లుల నుంచి వస్తున్న దుమ్ముతో నానా ఇబ్బందులు పడుతున్నామని కనుక సదరు మిల్లు యాజమానులు దుమ్ము బయటకు రాకుండా తగిన రక్షణ ఏర్పాట్లు చేసుకునేలా చూడాలని కోరుతూ పాపయ్య కాలనీకి చెందిన పలువురు సోమవారం స్పందనలో ఎంపిడిఒ జాన్ లింకన్‌కు, సచివాలయంలో పంచాయతీ సెక్రెటరీ సంజీవరెడ్డికి వినతి పత్రం అందజేశారు. సమస్యను పరిష్కరించాలని కోరారు.

పాస్‌పోర్టు పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం మండలం, నాగుల్లంక గ్రామానికి చెందిన యన్నాబత్తుల శ్రీలక్ష్మి, భర్త: రాంబాబు పాస్‌పోర్టు పడిపోయినది. పాస్‌పోర్టు నెం. **N7016802**, ది. 21-12-2023వ తేదీన నాగుల్లంక నుండి పి.గన్నవరం సెంటర్‌కు జిరాక్స్ వెళ్తున్న సమయంలో మార్గమధ్యంలో నా పాస్‌పోర్టు పడిపోయినది. దొరికినవారు ఈక్రింద అడ్రస్‌కు అందజేయగలరు.

అడ్రస్:
యన్నాబత్తుల శ్రీలక్ష్మి, భర్త: రాంబాబు
డోర్ నెంబర్: 4-145, చింతావారిపేట
నాగుల్లంక గ్రామం, పి.గన్నవరం మండలం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9640569929, 9573361580

ప్రకటన

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం, విలస గ్రామ కాపురస్తులు చిల్లే వీరవేణి (లేటు) W/o. సత్యనారాయణ గారికి చెందిన డాక్యుమెంటు నెంబర్ 1141/2002, సర్వే నెంబర్ 164/4ఇ పడిపోయినవని అయినవిల్లి పోలీస్ స్టేషన్ నందు కంప్లైంట్ ఇచ్చి ఉన్నారు. అలాగే పేపర్ యందు ప్రకటన ఇచ్చి ఉన్నారు. సదరు భూమిపై లోన్ ఇచ్చుటకు అభ్యంతరం లేదు. దీనిపై ఎవరైనా అభ్యంతరములు ఉన్నచో పది రోజుల్లోగా అయినవిల్లి మండలం NOB 1063 విలస పిఎసి నందు తెలుపగలరు.

ఇట్లు: **కె.సూర్యనారాయణ, సీఈఓ**
NOB 1063, విలస పిఎసి, అయినవిల్లి మండలం,
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,
భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా, ఆం.ప్ర.
I.A. 1913/2023 in I.A. 1529/2022
in O.S. No. 95/2022

పిటిషనర్/వాది:
దిర్సుమిల్లి శ్రీనివాస్, S/o. late జనార్ధనరావు, డో.నెం. 13-25-30, గునుపూడి, భీమవరం, భీమవరం మండలం.

రెస్పాండెంట్/ ప్రతివాదులు:
దిర్సుమిల్లి శ్రీధనలక్ష్మి అండ్ అదర్స్

R-5/D-5: మనేపల్లి లీల క్రిష్ణ, S/o. late మనేపల్లి వెంకట సత్య రామచంద్రరావు, R/o. H.No. 7-786, మనేపల్లివారి వీధి, జనార్ధనస్వామి గుడి దగ్గర, పెద్దేవం గ్రామం, తాళ్ళపూడి మండలం.

R-6/D-6: మనేపల్లి ఆదిత్యకుమార్, S/o. late మనేపల్లి వెంకట సత్య రామచంద్రరావు, R/o. H.No. 7-786, మనేపల్లివారి వీధి, జనార్ధనస్వామి గుడి దగ్గర, పెద్దేవం గ్రామం, తాళ్ళపూడి మండలం.

పై నెంబరు పిటిషన్/ దావాలో అందు మీకు కోర్టు నుండి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ 5వ, 6వ రెస్పాండెంట్స్/ డిఫెండెంట్స్ అయిన మీకు అందని దరిమిలా శ్రీ కోర్టు వారు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసులు వేసియున్నారు. పై నెంబు పిటిషన్/ దావా **ది. 25-01-2024 తేదీన వాయిదా అయి వున్నది. కావున మీరు ఉదయం 10.30 గంటలకు** కోర్టు వారు ముందు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ వాదనను వినిపించవలసినది. లేని యెడల మీ పరోక్షము నందు మీకు వ్యతిరేకముగా విచారణ జరుగును.

వాయిదా తేది: 25-01-2024

ఆర్.హెచ్.ఎన్.వి.సత్యనారాయణ (హరి)
వై.యోహాను (న్యూటన్)
అడ్వకేట్స్, వాది తరుపున అడ్వకేట్స్
భీమవరం, ప॥గో॥జిల్లా, సెల్: 9052057507

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,
భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా, ఆం.ప్ర.
I.A. 1912/2023 in
O.S. No. 95/2022

పిటిషనర్/వాది:
దిర్సుమిల్లి శ్రీనివాస్, S/o. late జనార్ధనరావు, డో.నెం. 13-95-30, గునుపూడి, భీమవరం, భీమవరం మండలం.

రెస్పాండెంట్/ ప్రతివాదులు:
దిర్సుమిల్లి శ్రీధనలక్ష్మి అండ్ అదర్స్

R-5/D-5: మనేపల్లి లీల క్రిష్ణ, S/o. late మనేపల్లి వెంకట సత్య రామచంద్రరావు, R/o. H.No. 7-786, మనేపల్లివారి వీధి, జనార్ధనస్వామి గుడి దగ్గర, పెద్దేవం గ్రామం, తాళ్ళపూడి మండలం.

R-6/D-6: మనేపల్లి ఆదిత్యకుమార్, S/o. late మనేపల్లి వెంకట సత్య రామచంద్రరావు, R/o. H.No. 7-786, మనేపల్లివారి వీధి, జనార్ధనస్వామి గుడి దగ్గర, పెద్దేవం గ్రామం, తాళ్ళపూడి మండలం.

పై నెంబరు పిటిషన్/ దావాలో అందు మీకు కోర్టు నుండి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ 5వ, 6వ రెస్పాండెంట్స్/ డిఫెండెంట్స్ అయిన మీకు అందని దరిమిలా శ్రీ కోర్టు వారు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసులు వేసియున్నారు. పై నెంబు పిటిషన్/ దావా **ది. 25-01-2024 తేదీన వాయిదా అయి వున్నది. కావున మీరు ఉదయం 10.30 గంటలకు** కోర్టు వారు ముందు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ వాదనను వినిపించవలసినది. లేని యెడల మీ పరోక్షము నందు మీకు వ్యతిరేకముగా విచారణ జరుగును.

వాయిదా తేది: 25-01-2024

ఆర్.హెచ్.ఎన్.వి.సత్యనారాయణ (హరి)
వై.యోహాను (న్యూటన్)
అడ్వకేట్స్, వాది తరుపున అడ్వకేట్స్
భీమవరం, ప॥గో॥జిల్లా, సెల్: 9052057507